మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 184
పేజీలు : 3

గురువారం 29.01.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## రాష్ట్రపతి, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

**-సంతాపం తెలిపిన ప్రముఖులు**



**టి మీడియా, జనవరి 28, బారామతి :** విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతి చెందడంపై పలువురు సంతాపం తెలిపారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అలాగే పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, రాజీకయ నాయుకులు స్పందిస్తున్నారు.

**అజిత్ పవార్ మృతి తీరని లోటు :** 'బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ సహా పలువురు మరణించడం చాలా బాధాకరం. అజిత్ పవార్ మరణం కోలుకోలేని నష్టం. మహారాష్ట్ర, సహకార రంగం అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఆయన కుటుంబ సభ్యులు, మద్దతుదారులు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇవ్వాలని ఆ దేవుడు కోరుకుంటున్నా' – ద్రౌపదీ ముర్ము, రాష్ట్రపతి

**అజిత్ పవార్ ప్రజల నాయకుడు :** 'అజిత్ పవార్ ప్రజల నాయకుడు, అట్టడుగు స్థాయి నుంచి బలమైన సంబంధాలు కలిగి ఉన్నారు. మహారాష్ట్ర ప్రజలకు సేవ చేయడానికి ముందంజలో ఉండి కష్టపడి పనిచేస్తారు. పరిపాలనా విషయాలపై అవగాహన, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించాలనే మక్కువ ఎక్కువ. ఆయన అకాల మరణం చాలా దిగ్భ్రాంతికరమైనది, విచారకరం. ఆయన కుటుంబానికి, అభిమానులకు నా సంతాపం. ఓం శాంతి' అని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## యూజీసీ

# కొత్త రూల్స్‌పై రగడ

## జనరల్ కేటగిరీ విద్యార్థుల నిరసనలు




**టీ మీడియా ,జనవరి 28 ,ఢిల్లీ బ్యూరో :** ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ భావనను పెంపొందించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) రూపొందించిన కొత్త రూల్స్?పై మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. ఈ నిబంధనలను వ్యతిరేకిస్తూ బిహార్, ఉత్తర్?ప్రదేశ్, బంగాల్ సహా పలు రాష్ట్రాల్లో జనరల్ కేటగిరీల విద్యార్థులు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జనరల్ కేటగిరీల విద్యార్థులను అభద్రతా భావానికి గురిచేసేలా ఈ రూల్స్ ఉన్నాయని నిరసనకారులు ఆరోపిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థుల్లాగే ఓబీసీ స్టూడెంట్స్?కు కూడా వివక్ష నుంచి రక్షణ కల్పించేలా నిబంధనల్లో సవరణలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంతకీ యూజీసీ ఇప్పుడు కొత్త రూల్స్‌ను ఎందుకు తెచ్చింది? ఆ నిబంధనల్లో ఏయే అంశాలను ప్రస్తావించారు జనరల్ కేటగిరీల విద్యార్థులు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు రాజకీయ నేతలు, విద్యావేత్తలు, విద్యార్థులు ఏమంటున్నారు ఈ కథనంలో చూద్దాం.

### రూల్స్ కఠినతరం

సమానత్వ భావనను పెంపొందించే నిబంధనలను దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో అమలు చేయడం ఇదే తొలిసారేం కాదు. ఇంతకుముందు వరకు '2012 యూజీసీ ఫ్రేమ్ వర్క్'లోని రూల్స్?ను అన్ని యూనివర్సిటీలు, కాలేజీలు అమలుచేసేవి. అయితే తాజాగా ఈ నిబంధనలను యూజీసీ కఠినతరం చేసింది. ఉన్నత విద్యాసంస్థల్లో సమానత్వాన్ని పెంపొందించే రూల్స్?లో ఈ మేరకు పలు కీలక సవరణలు చేసి, 2026 జనవరి 13న అధికారిక నోటిఫికేషన్?ను విడుదల చేసింది. వర్సిటీలు, కాలేజీల పరిధిలో కులపరమైన వివక్ష చూపడాన్ని నిలువరించడం, అందరికీ సమాన అవకాశాలను కల్పించడం దీని ప్రధాన లక్ష్యమని యూజీసీ వెల్లడించింది. 2012 యూజీసీ ఫ్రేమ్?వర్క్ స్థానంలో కొత్త రూల్స్?ను అమల్లోకి తెచ్చామని తెలిపింది.

### 2026 కొత్త రూల్స్

2012 యూజీసీ ఫ్రేమ్ వర్క్?లోని చాలావరకు నిబంధనలు సలహాపూర్వకంగా ఉండేవి. కానీ ఈ ఏడాది తెచ్చిన కొత్త రూల్స్ 'తప్పనిసరి పాటించాలి', 'తప్పనిసరి అమలు చేయాలి' అనే స్పష్టమైన స్వరంతో ఉన్నాయి. 2012 యూజీసీ ఫ్రేమ్ వర్క్?లో ఓబీసీ విద్యార్థులు అనే పదాన్నే ప్రస్తావించలేదు. కానీ కొత్త రూల్స్?లో ఓబీసీలను రక్షిత జాబితాలో చేరుస్తూ స్పష్టమైన ప్రస్తావన ఉంది. రూల్స్?ను అమలు చేయని ఉన్నత విద్యా సంస్థలపై చర్యలను తీసుకునే అంశమేదీ 2012 యూజీసీ ఫ్రేమ్ వర్క్?లో లేదు. కానీ కొత్త రూల్స్?లో దీనిపై స్పష్టమైన ప్రస్తావన ఉంది. యూజీసీ సమానత్వ నిబంధనలను అమలు చేయని వర్సిటీలు, కాలేజీలు గుర్తింపును, గ్రాంట్లను, ఆర్థిక సహాయాన్ని కోల్పోతాయని పేర్కొన్నారు. 2012 యూజీసీ ఫ్రేమ్ వర్క్??ను అన్ని యూనివర్సిటీలు, కాలేజీలు తమతమ సంస్థాగత నిబంధనలకు లోబడి అమలు చేస్తుండేవి. ఈ రూల్స్?కు విరుద్ధంగా ఎవరైనా విద్యార్థులు వ్యవహరించినా, వ్యక్తిగతంగా వారిని బాధ్యులను చేసేవారు కాదు. కానీ కొత్త రూల్స్ ప్రకారం ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ నిబంధనలకు విఘాతం కలిగితే, స్వయంగా యూనివర్సిటీల వీసీలు, కాలేజీల ప్రిన్సిపల్స్ వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. తీవ్రమైన కేసుల్లో బాధ్యులైన విద్యార్థులకు జైలు శిక్ష పడుతుంది.

### జనరల్ కేటగిరీ విద్యార్థుల వాదన ఇదీ

కుల వివక్షను నిరోధించే, సమానత్వాన్ని పెంపొందించే అంశంపై యూజీసీ తీసుకొచ్చిన కొత్త రూల్స్?ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. దీనిపై అత్యవసర వాదనలు వినేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తి జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం బుధవారం (జనవరి 28న) అంగీకరించింది. యూజీసీ కొత్త రూల్స్‌లోని 3(సీ) సెక్షన్‌లో ఉన్న కుల వివక్ష విభాగంలో కేవలం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను మాత్రమే చేర్చడంపై పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు.

### పాత్రలను గరిటెలతో వాయిస్తూ నిరసనలు

స్టీల్ పాత్రలను గరిటెలతో వాయిస్తూ యూజీసీ రూల్స్?కు వ్యతిరేకంగా బిహార్?లో పలుచోట్ల విద్యార్థులు నిరసన తెలిపారు. ఆనాడు కరోనాపై పోరాటానికి పాత్రలను గరిటెలతో కొట్టామని, ఇప్పుడు యూజీసీ కొత్త రూల్స్?పై సమరానికి వాటిని వినియోగిస్తున్నామని చెప్పారు. తమకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునేది లేదని జనరల్ కేటగిరీ విద్యార్థులు తేల్చి చెబుతున్నారు. బిహార్‌లోని చాలా జిల్లాల్లో ఈ నిరసనలు జరుగుతున్నాయి. పలుచోట్ల ప్రధాని మోదీ దిష్టిబొమ్మను నిరసనకారులు దహనం చేశారు. కర్ణి సేన, పరశురామ్ సేన వంటి సంస్థల సభ్యులు నిరసనకారులకు మద్దతు ప్రకటించారు.

## ఇంచార్జ్ మంత్రులకు

# మున్సిపల్ ఎన్నికలు ఛాలెంజ్..?

**టి మీడియా, జనవరి 28,హైదరాబాద్ బ్యూరో :** మున్సిపల్ ఎన్నికలు తెలంగాణ అధికార పక్షానికి సవాల్?గా మారుతున్నాయి. పూర్తి స్థాయిలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్స్?ని గెలుచుకోవాలని ఇప్పటికే నేతలకు దిశా నిర్దేశం చేసింది కాంగ్రెస్? హై కమాండ్. ఇవి పార్టీ సింబల్ మీద జరిగే ఎన్నికలు కావడంతో.... అనివార్యంగా ప్రభుత్వ పనితీరు, పార్టీ బలానికి సంబంధించిన లెక్కలు తెర మీదికి వస్తాయి. దీంతో సర్పంచ్ ఎన్నికల్లో 80 శాతానికి పైగా గెలిచిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎలక్షన్స్? ఛాలెంజ్? అవుతాయన్న మాటలు వినిపిస్తున్నాయి. అందుకే....అభ్యర్థుల ఎంపిక నుంచి మున్సిపల్ చైర్మన్?ను ఎన్నుకునే దాకా.... బాధ్యత మొత్తం ఇన్ఛార్జ్? మంత్రులదేనంటూ వాళ్ళ భుజాల మీద పెట్టారు పార్టీ పెద్దలు.ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ బాధ్యతను ఒక్కో మంత్రికి అప్పగించాలని సూచించారట సీఎం రేవంత్?రెడ్డి. ఆ లెక్క ప్రకారం అభ్యర్థి ఎంపిక నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు తన పరిధిలోని మున్సిపాలిటీల పూర్తి బాధ్యత సదరు మంత్రిదే. దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్? బలంగా ఉందన్నది పార్టీ నాయకుల లెక్క. దాంతో... అక్కడ ఇన్ఛార్జ్? మంత్రులు పార్టీని గెలిపించుకోవడానికి పెద్దగా కష్టపడాల్సిన పనిలేదన్న విశ్లేషణలున్నాయి. కానీ... మిగతా కొన్ని జిల్లాల్లో గడ్డు పరిస్థితులు ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. వాటిని అధిగమిస్తూ పూర్తిస్థాయిలో మెజారిటీ మున్సిపాలిటీలను గెలుచుకోవాల్సి ఉంటుంది. ఆయా పార్లమెంట్? నియోజకవర్గాల్లో ప్రతిపక్ష పార్టీలు కూడా బలంగానే ఉన్నాయి. అక్కడ లోక్?సభ ఎన్నికల్లో తమ ప్రత్యర్థి పార్టీలన్నీ కలిసి పనిచేశాయని ఇప్పటికే భావిస్తున్నారు కాంగ్రెస్? నాయకులు.ఈ పరిస్థితుల్లో కొన్ని మున్సిపాలిటీలు ఇన్ఛార్జ్? మంత్రులకు సవాలేనన్న అభిప్రాయం బలంగా ఉంది. ఇంకా చెప్పాలంటే కొందరిని టెన్షన్? పెడుతున్నాయట. ప్రధానంగా.. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ లోక్?సభ నియోజకవర్గాల పరిధిలో కాంగ్రెస్ ఇంకా పూర్తిస్థాయిలో బలం పెంచుకున్నట్టు కనిపించడం లేదు. ఇక్కడ బీఆర్?ఎస్?, బీజేపీ బలంగా ఉన్నాయి. దాంతో ఆయా నియోజక వర్గాల్లో గెలిచి రావడం అంత తేలిక కాదన్న మాటలు వినిపిస్తున్నాయి. అధికారంలో ఉండటం కొంత కలిసి వచ్చే అవకాశం అంశం అయినా....అప్రమత్తంగా ఉండాల్సిందేనని, గట్టిగా కష్టపడాల్సిందేనని అంటున్నారు పార్టీ నాయకులు. ఇలాంటి చర్చల నడుమే.... ఆయా నియోజకవర్గాల



ఇంచార్జ్?లకు టెన్షన్ పట్టుకున్నట్టు చెప్పుకుంటున్నారు. ఆదిలాబాద్ ఇంచార్జ్?గా.. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఉన్నారు. ఆ నియోజకవర్గంలో కష్టపడకుండా కాంగ్రెస్? గెలుపు సాధ్యం కాదు. సిట్టింగ్ ఎంపీలు కూడా ప్రత్యర్థి పార్టీలకు చెందిన వారే కావడంతో టఫ్ ఛాలెంజ్. మరో నియోజకవర్గం కరీంనగర్.ఇక్కడ కేంద్రమంత్రి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నియోజకవర్గంలో బీజేపీ, బి ఆర్ ఎస్ కూడా బలంగానే ఉన్నాయి. దీంతో.. అక్కడ ఇంచార్జి మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావుకి కూడా టఫ్? టాస్క్? అంటున్నారు. మిగిలిన పార్టీలు కూడా మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న క్రమంలో ఆయన ఎలా వర్కవుట్ చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఇక మరో సీనియర్ మినిస్టర్? ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఆయనకు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సొంత జిల్లా.. నిజామాబాద్ బాధ్యతలు అప్పగించారు. ఇక్కడి మున్సిపాలిటీ లు.. కార్పొరేషన్?ను పూర్తిగా గెలిచి తీరాల్సిన అనివార్యత ఏర్పడింది. అటు పి సి సిచీఫ్... ఇటు సీనియర్ మంత్రి ఉత్తం ఉన్నందున నిజామాబాద్ మీద అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే అక్కడి నాయకుల పనితీరుపై మంత్రి ఉత్తం అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ బలంగా లేని నియోజకవర్గంలో గెలిచి రావాలనే టార్గెట్ పెట్టడంతో... ఉత్తమ్?కు ఇది సవాలేనని అంటున్నారు. మరోవైపు ఇప్పటికే నేతల మధ్య ఉన్న అంతర్గత విభేదాల్ని సరిదిద్దే పనిలో పడ్డారు ఉత్తం. మొత్తానికి ఈ మూడు నియోజక వర్గాలతో పాటు బీజేపీ ఎంపీలు ఉన్న చోట..బీఆర్?ఎస్? కూడా వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునే అవకాశం లేకపోలేదంటున్నారు.

## 25 కోట్లమందిని

# పేదరికం నుంచి విముక్తి

**• బడ్జెట్ ప్రసంగంలో రాష్ట్రపతి**



**టి మీడియా, జనవరి 28, ఢిల్లీ బ్యూరో :** పేదల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించామని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. గత పదేళ్లలో 25 కోట్లమందిని పేదరికం నుంచి విముక్తి కల్పించామని చెప్పారు. ఇంకా 100 కోట్లకుపైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని వెల్లడించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుందని ప్రస్తావించిన రాష్ట్రపతి, బిర్సాముండా, సర్దార్ పటేల్‌కు నివాళులు అర్పించారు. వీరితో పాటు భారతరత్న భూపేన్ హజారికా శతజయంతి సందర్భంగా స్మరించారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం అందరికీ అందాలని అంబేడ్కర్ ఆకాంక్షించారని గుర్తు చేశారు. వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించామని, ప్రస్తుతం దేశంలో 150కిపైగా వందేభారత్ రైళ్లు ఉన్నాయని తెలిపారు. భారత్ తన సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేసుకోబోతోందని వెల్లడించారు.వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలిచింది. తయారీ రంగంలోనూ మంచి ప్రగతి నమోదవుతోంది. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. సామాజిక న్యాయసాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. నగదు బదిలీ ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకే నేరుగా డబ్బు జమ. ఆయుష్మాన్? భారత్ ద్వారా కోట్లమందికి వైద్యసేవలు అందిస్తున్నాం. సికిల్ సెల్ వంటి వ్యాధులపై పోరాటం సాగిస్తున్నాం. కరోనా తర్వాత బీమాపై ప్రజల్లో అవగాహన పెరిగింది. వికసిత్ భారత్‌లో రైతులు, మహిళలు, యువతది కీలకపాత్ర. జల్?జీవన్? మిషన్? ద్వారా కోట్లమందికి తాగునీరు అందిస్తున్నాం. దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి."


### పవర్ టెక్నాలజీ హబ్‌గా భారత్

ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడంపై దేశప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పన్ను సంస్కరణలు రూపొందుతున్నాయన్నారు. దేశం పవర్? టెక్నాలజీ హబ్?గా రూపొందుతోందని, దేశ అణువిద్యుత్? సామర్థ్యం క్రమంగా పెరుగుతోందన్నారు. అవినీతి కట్టడి ద్వారా ప్రభుత్వం ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోందని చెప్పారు.స్టార్టప్? ఎకో సిస్టమ్?లో భారత్? మూడోస్థానంలో నిలిచింది. ప్రపంచంలోనే మూడో అతి పెద్ద స్టార్టప్? కేంద్రంగా భారత్? నిలిచింది. కొత్తగా 25 లక్షల సంస్థలు స్టార్టప్?లుగా నమోదయ్యాయి. ఐటీ, జీసీసీ రంగంలో కొత్త ఉద్యోగాలు భారీగా పెరిగాయి. ఐటీ, ఐటీఈఎస్? రంగాలు కోట్లమందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా జాతీయ విద్యా విధానం తీసుకువచ్చాం. దేశంలో లక్షన్నర అటల్? టింకర్లింగ్? ల్యాబ్స్? ఏర్పాటు చేశాం. 2030లో కామన్వెల్త్? క్రీడల నిర్వహణకు భారత్? సిద్ధంగా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ దేశాలకు భారత్? ఒక వారథిగా ఉంది. అంతర్జాతీయ సంక్షోభాల నివారణలో భారత్? కీలకపాత్ర పోషిస్తోంది. 1500 ఏళ్ల తర్వాత సోమ్?నాథ్? ఆలయాన్ని పునర్? నిర్మించుకున్నాం. ప్రాచీన చరిత్ర, ఆధారాలను డిజిటలీకరణ చేస్తున్నాం. ఈశాన్య భారతంలో వైద్యరంగంలో మౌలిక సదుపాయాలు పెంచాం. భవిష్యత్?ను దృష్టిలో ఉంచుకుని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోంది. వికసిత్? భారత్?లో రైతుకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చాం. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నాం. రైతుకు దన్నుగా నిలిచేందుకు ఆహార శుద్ధి రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం."

గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్? జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలకపాత్ర కల్పించాం. ఆపరేషన్? సిందూర్ మన సైన్యం సత్తా చాటింది. భారత్?పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం మొత్తం చూసింది. వెనుకబడిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం. నానో చిప్?ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్?ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్? పరిశ్రమలో 15 లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు ఇచ్చాం. పీఎం విశ్వకర్మ జన ద్వారా 20 లక్షల మందికి శిక్షణ ఇచ్చాం. 95 కోట్లమందికిపైగా సామాజిక భద్రత కల్పించాం" అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు.

# విమాన ప్రమాదం

**• డిప్యూటీ సీఎం మృతి**



**టి మీడియా, జనవరి 28, బారామతి :** మహారాష్ట్రలో జరిగిన విమాన ప్రమాదంలో ఉపముఖ్యమంత్రి, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ అజిత్ పవార్ మరణించారు. విమానం ల్యాండ్? అవుతుండగా ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో అజిత్? పవార్?తో సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.బుధవారం పుణెలోని బారామతిలో జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారంలో అజిత్ పవార్ పాల్గొనాల్సి ఉంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగు కీలక ప్రజాసభలకు అజిత్ పవార్ హాజరుకావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే ఆయన ముంబై నుంచి బారామతికి విమాన ప్రయాణం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఉదయం ముంబయి నుంచి బారామతికి వీఎస్?ఆర్? సంస్థకు చెందిన లీర్‌జెట్-45 విమానంలో బయలుదేరారు. బారామతిలో ల్యాండ్ అవుతుండగా 8:45 గంటల సమయంలో ఆయన విమానం అకస్మాత్తుగా కుప్పకూలింది. దీంతో భారీగా మంటలు చెలరేగాయి. విమానం పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత వర్గాలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. సాంకేతిక లోపం కారణంగానే ఈ ఘటన జరిగినట్లుగా తెలుస్తోంది. విమానంలో అజిత్ పవార్‌తో పాటు మరో ఇద్దరు భద్రతా సిబ్బంది, ఇద్దరు క్రూ సభ్యులు ఉన్నారు.

### ధ్రువీకరించిన డీసీజీఏ

మరోవైపు బారామతి విమాన ప్రమాదాన్ని పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) ధ్రువీకరించింది. విమానం ప్రమాదంలో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని పేర్కొంది. అయితే బుధవారం ఉదయం 8:45 గంటలకు బారామతిలోని రన్‌వే థ్రెషోల్డ్ వద్ద క్రాష్ ల్యాండింగ్ జరిగిందని వెల్లడించింది. ఈ ప్రమాదంలో అజిత్ పవార్‌తో సహా ఐదుగురు మృతి చెందినట్లు తెలిపింది. ఘటనాస్థలి నుంచి ఇప్పటికే మూడు మృతదేహాలను వెలికితీసినట్లు పుణె ఎస్?పీ సందీప్ సింగ్ గిల్ తెలిపారు. వాటిని గుర్తించేందుకు ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.అజిత్ పవార్, ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్? సోదరుడి కుమారుడు. 2023లో ఎన్సీపీ రెండుగా చీలింది. అందులో ఒక వర్గానికి అజిత్ పవార్ ఆధ్వర్యంలో, మరో వర్గం శరద్ పవార్ నాయకత్వంలో కొనసాగుతోంది. ఆ తర్వాత అజిత్ పవార్ ఎన్డీఏ ప్రభుత్వంలో చేరి మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల పింప్రి-చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఈ రెండు వర్గాలు కలిసి పోటీ చేసి అందరినీ ఆశ్చర్యపర్చాయి. అజిత్ పవార్?- శరద్ పవార్ మళ్లీ కలిసిపోవడంపై ఎన్సీపీ వర్గాలు ఆనందం వ్యక్తం

3లో..

# లైవ్ స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటు

**• ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు**

**టి మీడియా, జనవరి 28, అమరావతి :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మొత్తం 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అభివృద్ధి, విద్య, వైద్యం, మౌలిక వసతులు, ఉపాధి, పర్యాటక రంగాలకు సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పిడుగురాళ్ల వైద్య కళాశాలను పీపీపీ (పబ్లిక్--ప్రైవేట్ పార్ట్?నర్?షిప్) విధానంలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ఎస్వీ యూనివర్సిటీ పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీ చేసే అంశంపై చర్చ జరిగింది.ఇక, పలమనేరులో లైవ్



స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటు కోసం భూ బదిలీ ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అర్జున్ అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖపట్నంలో 500 చదరపు గజాల స్థలం కేటాయించేందుకు కూడా అంగీకారం తెలిపింది. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులకు గ్రూప్--1 ఉద్యోగం కల్పించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల రుణానికి ప్రభుత్వ గ్యారెంటీ ఇవ్వాలని నిర్ణయించింది.మరోవైపు, అమరావతి పరిధిలో వీధిపోటు భూములు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్?గ్రేడ్?కు కూడా మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పలు సంస్థలకు భూకేటాయింపులపై కేబినెట్ ఆమోదం తెలిపింది. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఫైవ్ స్టార్ రిసార్ట్ ఏర్పాటు, అలాగే కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్క్ నిర్మాణానికి భూకేటాయింపులు చేయాలని నిర్ణయించింది. ఇదే సమావేశంలో పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులు, ఇంధన శాఖకు సంబంధించిన పలు పరిపాలన అనుమతులకు కూడా రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# కుల, మతాలు దాటిన అనుబంధం

## - ముస్లిం కుమార్తెకు పెళ్లి చేసిన హిందూ తండ్రి



**టీ మీడియా ,జనవరి 28, దమోహ్ :** మతం, కులం, రంగు పేరుతో మనుషులు విడిపోతూ, ఒకరిపై ఒకరు ద్వేషం పెంచుకుంటున్న నేటి సమాజంలో, మధ్యప్రదేశ్?లోని దమోహ్ జిల్లా, తెండుఖేడ తహసీల్?లో మానవత్వాన్ని చాటే ఒక అద్భుతమైన సంఘటన జరిగింది. ఒక హిందూ వ్యక్తి తను అల్లారు ముద్దుగా పెంచుకున్న అమ్మాయిని, ఓ ముస్లిం అబ్బాయికి ఇచ్చి అంగరంగ వైభోగంగా వివాహం జరిపించాడు. దీనికి ఆ గ్రామ ప్రజలందరూ సహకరించారు. కన్న బిడ్డను అత్తారింటికి పంపించినట్లు పంపించారు. ఇది కేవలం ఒక పెళ్లి వార్త కాదు. మత సామరస్యానికి, సోదరభావానికి అద్దం పట్టే నిలువెత్తు నిదర్శనం.

### కన్యాదానం

అజిత్?పూర్ పంచాయతీ పరిధిలోని నిబోరా గ్రామంలో యాదవులు అధికంగా ఉంటారు. ఒకరకంగా చెప్పాలంటే వారిదే అక్కడ ఆధిపత్యం. ఈ గ్రామంలో గూడూ ఖాన్ అనే వ్యక్తి తన భార్య, కుమార్తె నజ్మా ఖాన్?తో కలిసి నివసిస్తున్నాడు. కూలీ పనుల నిమిత్తం ఆ ముస్లిం దంపతులు తరచుగా గ్రామం బయట ఉండాల్సి వచ్చేది. ఆ సమయంలో తమ ఏకైక కుమార్తె నజ్మాను పొరుగున ఉన్న రామ్?రాజ్ యాదవ్ సంరక్షణలో వదిలి వెళ్లేవారు. రామ్?రాజ్ ఆ బాలికను తన సొంత బిడ్డలాగే భావించి, అల్లారుముద్దుగా పెంచి పెద్దచేశారు.

### పసుపు కొట్టిన గ్రామస్తులు

నజ్మా పెళ్లి వయస్సుకు వచ్చింది. కానీ గూడూ ఖాన్ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండటంతో, రామ్?రాజ్ యాదవ్ ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. తన సొంత కుమార్తెకు ఎలాగైతే పెళ్లి చేస్తాడో, అలాగే నజ్మా వివాహాన్ని కూడా తానే జరిపించాలని నిర్ణయించుకున్నాడు. ఇదే విషయాన్ని ఊరు ప్రజలకు చెప్పాడు. ఈ ప్రతిపాదనకు ఊరంతా ఏకమై మద్దతు పలికింది. యాదవ్ సామాజిక వర్గం మొత్తం ఈ వివాహానికి తమ వంతు సహకారాన్ని అందించింది.

### ముస్లిం వరుడికి హిందూ ఆతిథ్యం

తేజ్?గఢ్?కు చెందిన షాహిద్ అనే యువకుడితో నజ్మా పెళ్లి నిశ్చయమైంది. బరాత్ (పెళ్లి బృందం) గ్రామానికి చేరుకోగానే, వారు ఒక హిందూ కుటుంబం ఇళ్లు కనిపించింది. దీనితో వాళు ఆశ్చర్యపోయారు. కానీ అక్కడ జరిగిన ఏర్పాట్లు చూసి వారి కళ్లు చెమర్చాయి. బరాత్ బస నుంచి భోజన వసతుల వరకు అన్నింటినీ యాదవ్ కుటుంబమే దగ్గరుండి చూసుకుంది.

### కన్నీటి వీడ్కోలు

పెళ్లి వేడుక ముస్లిం సంప్రదాయం ప్రకారం అంగరంగ వైభవంగా జరిగింది. అయితే నజ్మా అత్తారింటికి వెళ్తున్న సమయంలో, ఆ దృశ్యం చూసి ఊరంతా కన్నీళ్లు పెట్టుకుంది. ఆ అమ్మాయిని చిన్నప్పటి నుంచి పెంచి పెద్ద చేసిన రామ్?రాజ్ యాదవ్, "నా బిడ్డను చిన్నప్పటి నుంచి కంటికి రెప్పలా కాపాడాను. ఈరోజు ధూమ్ ధామ్?గా పెళ్లి చేసి పంపిస్తున్నాను. నా దృష్టిలో తను నా సొంత కూతురికంటే తక్కువేం కాదు" అని చెబుతూ భావోద్వేగానికి లోనయ్యారు.

### ప్రశంసల జల్లు

ఈ వివాహానికి హాజరైన తేజ్?గఢ్ మాజీ సర్పంచ్ కమల్ ఖాన్ మాట్లాడుతూ, "యాదవ్ కుటుంబం చేసిన ఈ పని నిజంగా ప్రశంసనీయం. ఇది హిందూ-ముస్లిం ఐక్యతకు పరాకాష్ట" అని కొనియాడారు. వరుడు షాహిద్ కూడా యాదవ్ కుటుంబం చూపిన ప్రేమకు ముగ్ధుడై, ఇలాంటి దృశ్యాలు చూడటం చాలా అరుదు అని సంతోషం వ్యక్తం చేశాడు.నేటి కాలంలో కులమతాల పేరిట గొడవలు పడే వారికి, మానవత్వమే అసలైన మతం అని నిబోరా గ్రామ ప్రజలు చాటిచెప్పారు. ప్రస్తుతం ఈ వార్త ఆ చుట్టపక్కల గ్రామాల్లో పెద్ద చర్చనీయాంశం అయ్యింది.

# 100 అడుగుల దూరం

## - 5 సార్లు పేలుళ్ల శబ్ధాలు



**టి మీడియా, జనవరి 28, ఢిల్లీ బ్యూరో :** మహారాష్ట్రలో జరిగిన విమాన ప్రమాదంలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. అయితే రన్‌వేకు 100 అడుగుల దూరంలోనే విమానం కూలిపోయిందని ప్రత్యక్షులు చెబుతున్నారు. అలాగే విమానంలో ఉన్న వాళ్లని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించిమని, కానీ మంటలు చెలరేగడంతో విఫలమైందని తెలిపారు.విమానం కిందకు దిగుతున్నప్పుడు నియంత్రణ కోల్పోతున్నట్లు కనిపించిందని ప్రత్యక్ష సాక్షి చెప్పారు. 'విమానం రన్‌వేకు సుమారు 100 అడుగుల దూరంలో విమానం కూలిపోయింది. విమానం ల్యాండ్ అవుతున్నప్పుడు కూలిపోతుందని అని అనిపించింది. అలాగే జరిగింది. అనంతరం భారీగా పేలి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఆ తర్వాత మరో 4-5 సార్లు పెలుళ్లు సంభవించాయి' అని చెప్పారు.విమానం కూలి మంటల్లో చిక్కుకున్న దృశ్యం చూసిన వెంటనే స్థానికులు సంఘటన స్థలానికి పరుగులు తీశారని మరో ప్రత్యక్ష సాక్షి తెలిపారు. 'ప్రజలు అక్కడికి చేరుకుని విమానంలో ఉన్న ప్రయాణికులను బయటకు తీసేందుకు ప్రయత్నించారు. కానీ భారీ మంటలు చెలరేగడం వల్ల వారు సహాయం చేయలేకపోయారు' అని చెప్పారు.

### 'ఇంటి సమీపంలో పడిన విమాన భాగాలు'

పేలుడు తర్వాత విమానంలోని అనేక భాగాలు గాల్లోకి ఎగిరి తన ఇంటి సమీపంలో పడిపోయాయని స్థానిక మహిళ పేర్కొంది. గాల్లో ఉన్నప్పుడే కొంచెం నియంత్రణ కోల్పయినట్లు అనిపించనది తెలిపింది. ల్యాండ్ చేయడానికి రన్?వే వద్దకు వస్తుండగా బలంగా నేలను ఢీకొట్టి పేలిపోయిందని తెలిపింది. ఆ సమయంలో పెద్ద శబ్దం వినిపించిందని చెప్పింది.



## బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు

**టీ మీడియా ,జనవరి 28, హైదరాబాద్? బ్యూరో:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వేళ గద్వాల మున్సిపాలిటీలో బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు పెద్ద షాకే తగిలింది. బీజేపీ, కాంగ్రెస్? పార్టీల నేతలు తమ అనుచరులతో కలిసి పెద్ద సంఖ్యలో బీఆర్?ఎస్?లో చేరారు. బీజేపీ 37వ వార్డు పట్టణ కార్యదర్శి చిత్తారి కిరణ్ వందమంది అనుచరులతో బీఆర్?ఎస్?లో చేరారు. వీరితోపాటు 24,5వ వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమంతు నాయుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్ కేశవ్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదు

**-దానం నాగేందర్?**



**టీ మీడియా ,జనవరి 28, హైదరాబాద్? బ్యూరో :** బీఆర్?ఎస్ పార్టీ అనర్హత పిటిషన్?పై ఖైరతాబాద్? ఎమ్మెల్యే దానం నాగేందర్? అఫిడవిట్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారన్న పిటిషన్?ను కొట్టివేయాలని స్పీకర్?కు ఆయన విజ్ఞప్తి చేశారు. తాను బీఆర్?ఎస్? పార్టీకి రాజీనామా చేయలేదని చెప్పారు. బీఆర్?ఎస్? పార్టీ తనను సస్పెండ్? చేసినట్లు ఎటువంటి సమాచారం లేదని పేర్కొన్నారు. తాను 2024 మార్చిలో కాంగ్రెస్? సమావేశానికి వెళ్లానని, వ్యక్తిగత హోదాలో మాత్రమే వెళ్లినట్లు తెలిపారు.

### పిటిషన్‌లోని అంశాలపై మాత్రమే వివరణ

మీడియా కథనాల ఆధారంగా పార్టీ మారినట్లు బీఆర్?ఎస్? భావిస్తోందన్న దానం అనర్హత పిటిషన్?లోని అంశాలపై మాత్రమే వివరణ ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. గతంలో కోర్టు తీర్పులను అనుసరించి బీఆర్?ఎస్? అనర్హత పిటిషన్? చెల్లుబాటు కాదని పేర్కొన్నారు. అనర్హత పిటిషన్? తర్వాతి పరిణామాలను అనుబంధ సమాచారంగా అంగీకరించవద్దని కోరారు.



## ఘోర రోడ్డు ప్రమాదం

**-ఇద్దరు విద్యార్థులు మృతి**

**టీ మీడియా ,జనవరి 28, హైదరాబాద్? బ్యూరో :** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులుదుర్మరణం చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది . కారులో ప్రయాణిస్తున్న 8 మంది విద్యార్థులు అతివేగంగా వెళుతూ మెట్రో పిల్లర్ 97ను బలంగా ఢీకొట్టిందిఈ ఘటనలో సాయి వరుణ్, నిఖిల్ అనే ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే చనిపోగా వెంకట్, రాకేష్, యశ్వంత్ అనే ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సాత్విక్, హర్షవర్ధన్, అభినవ్ అనే ముగ్గురు సురక్షితంగా బయటపడ్డారు. బాధితులు వనపర్తి జిల్లాకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థులుగా గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## అజిత్ పవార్ మరణం పట్ల

**-మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్? సంతాపం**



**టీ మీడియా ,జనవరి 28, హైదరాబాద్? బ్యూరో :** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం ప్రకటించారు. రైతు ఉద్యమ నేతగా తన ప్రజా జీవితాన్ని ప్రారంభించి, మహారాష్ట్ర రాజకీయాల్లో సీనియర్ రాజకీయ నేతగా ఎదిగి, పలు హోదాల్లో పనిచేసిన అజిత్ పవార్ మరణం మహారాష్ట్ర రాజకీయాలకు తీరని లోటని కేసీఆర్ అన్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రజలతో ఎంతో అనుబంధమున్న నాయకుడు అజిత్? పవార్ అని బీఆర్?ఎస్? వర్కింగ్? ప్రెసిడెంట్? కేటీఆర్?అన్నారు. అజిత్? పవార్? మరణం మహారాష్ట్ర రాజకీయాలకు తీరని నష్టమని, ఆయన కుటుంబం, సహచరులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పురపాలికల్లో రాజకీయ వేడి

## - కొలిక్కిరాని అభ్యర్థుల ఎంపిక



**టి మీడియా, జనవరి 28,హైదరాబాద్ బ్యూరో :** పురపాలక సంఘాల ఎన్నికలకు షెడ్యూల్? విడుదలైంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో రాజకీయ వేడి రాజుకుంది. బుధవారం నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. దీంతో మరో 15 రోజుల్లోనే ఎన్నికల ప్రక్రియ మొత్తం ముగియనుంది. ఇంత సమయం తక్కువ ఉండటంతో అన్ని పార్టీ వర్గాల్లో ఒక్కసారిగా ఎన్నికల హడావుడి మొదలైంది. అయితే ఉమ్మడి వరంగల్? జిల్లా వ్యాప్తంగా 12 మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగనున్నాయి. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పార్టీలు కసరత్తు చేశాయి. అయినప్పటికీ అభ్యర్థుల ఖరారు అంశం ఇంకా పూర్తి కాలేదు.ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావహులంతా నేతల చుట్టూ తిరుగుతూ అవకాశమివ్వాలని కోరుతున్నారు. దీంతో రాష్ట్రంలోని పోటీ ఎక్కువగా ఉన్న వార్డుల్లో ప్రధాన పార్టీల అభ్యర్థుల ఎంపిక విషయంలో కొంత తర్జనభర్జన నెలకొంది. వివిధ స్థాయిల్లో పరిశీలన చేసి ఎంపిక చేస్తున్నారు. నామినేషన్?ల ఘట్టం ప్రారంభమవుతున్న నేపథ్యంలో సమయం ఆలస్యం కాకుండా అభ్యర్థులను ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### ముందస్తుగానే ఓటర్లతో ముచ్చట

ఆశావహుల్లో అత్యధికులు టికెట్ తమకే వస్తుందనే నమ్మకంతో ఎదురుచూస్తున్నారు. పార్టీలలోని ప్రధాన నేతల అండదండలు ఉన్నాయని తప్పనిసరిగా బీఫారం తమకే వస్తుందని వారి స్నేహితులు, బంధువుల వద్ద చెప్పుకొంటున్నారు. టికెట్ రాకుండానే వీరంతా పోటీ చేయాలనుకుంటున్న వార్డుల్లో ఓటర్లను కలుస్తున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల్లో వార్డు సమస్యల విషయాలను పోస్టు చేస్తున్నారు. ఆపై పార్టీ పెద్దలతో దిగిన ఫొటోలను షేర్ చేస్తున్నారు. ఓటర్ల జాబితాపై వర్గాల వారీగా చేసుకుని ఎన్నికల కోసం కసరత్తు చేస్తున్నారు. ప్రభావం చూపే వ్యక్తులు, వివిధ వర్గాల ప్రతినిధులను కలుస్తూ పోటీ చేసే ఆలోచన విషయాన్ని చెబుతున్నారు.

### పొత్తులతో వారి ఆశలకు గండి

అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షంతో వామపక్షాలు పొత్తుల చర్చలు జరిపాయి. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు పొత్తు అంశాలపై ఇరుపార్టీలు ఇంకా అవగాహనకు రాలేదు. చివరి నిమిషంలో అధికార, ప్రతిపక్ష పార్టీలతో వామపక్ష పార్టీలకు పొత్తు పొడిస్తే వార్డుల సర్దుబాటులో ఆయా పార్టీల పోటీదారుల ఆశలకు గండి పడే అవకాశం ఉంది.

### ఆశావహుల్లో ఉత్కంఠ

క్రియాశీలక రాజకీయాల్లో ఉన్న వారు రాజకీయ పదవులపై ఆశతో ఉన్నారు. వీరికి పుర ఎన్నికల రూపంలో ప్రజాప్రతినిధి అయ్యే అవకాశంగా భావించి పోటీకి సిద్ధమవుతున్నారు. పార్టీ టిక్కెట్టు దక్కించుకోవడం కీలకం కావడంతో అధికార పార్టీలోని వారు ఎమ్మెల్యేలను మిగతా పార్టీల వారు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్?ఛార్జ్?లు ముఖ్య నేతల ఆశీస్సుల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. షెడ్యూల్? కూడా విడుదలై నామినేషన్లు మొదలు కానున్న నేపథ్యంలో వీరిలో ఉత్కంఠ తీవ్రమైంది.

### పోటీ చేసేందుకు ఇవి తప్పనిసరి

ఎన్నికల్లో పోటీకి అర్హతలు, డిపాజిట్, ఎన్నికల వ్యయ పరిమితిపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే మార్గదర్శకాలను ప్రకటించింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పోటీ చేయాలనుకునే అభ్యర్థి భారత పౌరుడై ఉండాలి. పోటీ చేసేందుకు కనీసం 21 ఏళ్ల వయసు ఉండాలి. ఏదైనా వార్డు నుంచి కౌన్సిలర్?గా పోటీ చేయాలంటే ఆ మున్సిపాలిటీలోని ఏదైనా ఒక వార్డులో ఓటరుగా నమోదై ఉండాలి. అదేవిధంగా కార్పొరేటర్?గా పోటీ చేయాలంటే ఆ కార్పొరేషన్?లోని ఒక డివిజన్?లో ఓటరుగా ఉండాలి. పార్టీ తరఫున పోటీ చేస్తే వార్డు లేదా డివిజన్?లోని ఒక ఓటరు ప్రతిపాదించాలి. ఇండిపెండెంట్?గా ఎన్నికల బరిలో నిలిస్తే పది మంది ఓటర్లు ఆ అభ్యర్థిని ప్రతిపాదించాలి. ఒక ఓటరు ఒకరిని మాత్రమే ప్రతిపాదించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

### వీరు అనర్హులు

పోటీ చేసే వ్యక్తి ఆ మున్సిపాల్టీ లేదా కార్పొరేటర్?లో కాంట్రాక్టరుగా ఉండకూడదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో, కార్పొరేషన్, మున్సిపాల్టీల్లో లాభదాయక పదవులు చేపట్టకూడదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు నుంచి తొలగించి ఉంటే వారు పోటీకి అనర్హులు. గతంలో ఎన్నికల్లో పోటీ చేసి ఖర్చుల వివరాలు సమర్పించని కారణంగా ఎస్?ఈసీ అనర్హుల జాబితాలో ఉన్నవారు ఐపీ పెట్టిన వారు కూడా పోటీ చేయరాదు.

## టీఎస్ ఐసెట్ నోటిఫికేషన్ షెడ్యూల్



**టి మీడియా, జనవరి 28,హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించే 'టీఎస్ ఐసెట్-2026' షెడ్యూల్ విడుదలైంది. బుధవారం హైదరాబాద్?లోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలిలో జరిగిన సమావేశంలో షెడ్యూల్‌ను విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఈ పరీక్ష బాధ్యతలను ఉన్నత విద్యా మండలి నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీకి అప్పగించింది. టీఎస్ ఐసెట్ కన్వీనర్?గా ఎంజీయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ సీనియర్ ప్రొఫెసర్, యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ అల్వాల రవి నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, వివిధ యూనివర్సిటీల వీసీలు, వివిధ సెట్స్ కన్వీనర్లు పాల్గొన్నారు.

షెడ్యూల్..

ఫిబ్రవరి 6న నోటిఫికేషన్ విడుదల, ఫిబ్రవరి 12 నుండి ఆన్?లైన్ దరఖాస్తుల ప్రారంభం,మార్చి 16 వరకు దరఖాస్తుల రిజిస్ట్రేషన్ సమర్పణకు చివరి గడువు.

రిజిస్ట్రేషన్ ఫీజు..

ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు రూ.550 ఆన్?లైన్?లో చెల్లించాలి, ఇతర అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులకు రూ.750,ఆన్?లైన్?లో దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులకు మే 13, 14న కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహిస్తారు.

సకాలంలో దరఖాస్తు చేసుకోవాలి

తెలంగాణ వ్యాప్తంగా టీఎస్ ఐసెట్ ప్రవేశ పరీక్షలు నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ నిర్వహిస్తుంది. పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కాగానే అర్హులైన అభ్యర్థులంతా సకాలంలో దరఖాస్తులను సమర్పించాలి. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సైతం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.



## ప్రారంభమైన నామినేషన్ల పర్వం

**టీ మీడియా ,జనవరి 28 ,ఆత్మకూరు:** వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం సిద్ధమయింది. ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ వేశారు. కట్టుదిట్టమైన భద్రత చర్యలు ఏర్పాటు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణం లో ఒక పార్టీ నుండి ఇతర పార్టీలలోకి చేరికలు ప్రారంభం ఇయ్యాయి.

## అజిత్ పవార్ మృతి పట్ల


**-ఏపీ మంత్రివర్గం సంతాపం**



**టీ మీడియా ,జనవరి 28, అమరావతి :** ఎన్సీపీ నాయకుడు, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్? పవార్? మృతి పట్ల ఆంధ్రప్రదేశ్? మంత్రివర్గం తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బుధవారం ఏపీ మంత్రివర్గ సమావేశం చంద్రబాబు అధ్యక్షతనజరిగింది.సమావేశంప్రారంభంలోనే విమాన ప్రమాదంపై ప్రస్తావిస్తూ ఘటనపై సంతాపం వ్యక్తం చేశారు. అజిత్? పవార్? సహా ఐదుగురు మృతిపై విచారం వ్యక్తం చేశారు. అజిత్? పవార్? మృతి చెందడం బాధాకరమని, ఆయన ఆకస్మిక మృతి పట్ల కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదం మహారాష్ట్రతో పాటు దేశానికి తీరని లోటని మంత్రి లోకేష్? అన్నారు.మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్? పవార్ తో పాటు మరో 5గురు విమాన ప్రమాదంలో దుర్మరణం చెందారు. బారమతిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు చార్టెడ్? విమానంలో ప్రయాణిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.ముంబయిలో నిన్న జరిగిన క్యాబినేట్? సమావేశంలో పాల్గొన్న ఆయన బుధవారం ఉదయం జిల్లా కేంద్రంలో జరుగనున్న జిల్లా పరిషత్? ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు తన చార్టెడ్? విమానంలో బారమతిలో ఉదయం 8.45 గంటలకు ల్యాండ్? అవుతుండగా కుప్పకూలిపోయిందని. ఈ ప్రమాదంలో డిప్యూటీ సీఎం అజిత్? పవార్? చనిపోయారని డీజీసీఏ వెల్లడించింది.

## మంత్రిని కలిసిన సర్పంచ్

**దేశ్ పాండే నర్సింగరావు.**



**టీ మీడియా ,జనవరి 28, టేక్మాల్ ప్రతినిధి:** మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని దాదాయిపల్లి సర్పంచ్ గ్రామ దేశ్ పాండే నర్సింగరావు, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారిని మర్యాదపూర్వకంగా కలుసుకొని, మన గ్రామానికి సంబంధించిన ముఖ్యమైన సమస్యలను మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంబంధిత అవసరాలు, అభివృద్ధి పనులపై సవివరంగా వివరణ ఇవ్వగా, మంత్రి గారు సానుకూలంగా స్పందించి, త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మన గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సర్పంచ్ గారి కృషికి గ్రామ ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నాయకత్వం వల్ల మన గ్రామం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల కోసం నిరంతరం పరితపించే నాయకత్వానికి ఇది మరో నిదర్శనం.మన గ్రామానికి మంచి రోజులు రాబోతున్నాయని తెలిపారు.

# కదిరి శ్రీలక్ష్మీనరసింహస్వామికి తాళ్లరేవు తాడు

**టి మీడియా, జనవరి 28, శ్రీసత్యసాయి :** శ్రీసత్యసాయి జిల్లా కదిరిలో కొలువైవున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ ఉత్సవాలలో భాగంగా నిర్వహించే స్వామివారి రథయాత్ర అత్యంత ప్రాముఖ్యత కలిగిన మహోత్సవం. ఈ రథానికి కట్టిన తాడును పట్టుకుని లాగేందుకు వేలాది మంది భక్తులు పోటీ పడుతుంటారు. అంతటి విశిష్టత కలిగిన తాడును తయారు చేయడానికి 300 మంది యువకులు వారం రోజులపాటు శ్రమిస్తారు. దీనిని తయారు చేసేది మాత్రం మత్స్యకార కుటుంబాలకు చెందినవారే కావడం గమనార్హం.

### 50 ఏళ్లుగా ప్రసిద్ధి

కాకినాడ జిల్లాలోని తాళ్లరేవు మండలం 50 ఏళ్లుగా తాళ్ల పరిశ్రమకు ప్రసిద్ధి. ఇప్పుడంటే నైలాన్ తాళ్లు యంత్రాలు మీద తయారై మార్కెట్లోకి వస్తున్నాయి కానీ తాళ్లరేవులో పూర్వీకులు కొబ్బరి పీచు, తాటిపీచుతో తయారుచేసిన తాళ్లను సముద్రంలో వేటకు వెళ్లే పెద్దపెద్ద బోట్లు, లంగర్ వేసేందుకు ఈ తాళ్లనే ఉపయోగించేవారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఏ రథానికి తాడు అవసరమైనా తాళ్లరేవు నుంచే తీసుకు వెళ్లేవారు. తాళ్లరేవుకు చెందిన వ్యాపారి సామా సూర్య ప్రకాశ్? కదిరి నరసింహస్వామి రథం కొరకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి 30 అంగుళాల మందం, 40 అడుగుల పొడవుతో,


2 టన్నుల బరువు ఉండే తాడును తయారు చేయించి ఆలయానికి

పంపుతారు. తొలుత సన్నటి పొడవైన 220 కొబ్బరి తాళ్లను ఒక తాడుగా చుడతారు. అలాంటివి నాలుగు తయారైన తర్వాత ఆ నాలుగింటినీ కలిపి ఒకతాడుగా మెలి పెడతారు. ఇదంతా పూర్తిగా పూర్వికుల నుంచి వస్తున్న సంప్రదాయ పద్ధతిలో ఏ విధమైన యంత్రాలు వాడకుండా తయారు చేయడం విశేషం. వచ్చే నెలలో జరగనున్న స్వామివారి ఉత్సవాల నాటికి ఈ తాడును ప్రత్యేక వాహనంలో తరలించనున్నారు.

### దేశంలోనే మూడవ అతిపెద్ద రథం

కదిరి స్వామి వారి రథం భారతదేశంలోనే మూడవ అతిపెద్ద రథంగా ప్రసిద్ధి చెందింది. ఇది సుమారు 540 టన్నుల బరువు, 37.5 అడుగుల ఎత్తు కలిగి ఉంటుంది.

### మత సామరస్యానికి ప్రతీక

ఈ రథోత్సవంలో హిందువులతో పాటు వేల సంఖ్యలో ముస్లిం భక్తులు కూడా పాల్గొంటారు. ముస్లిం భక్తులు స్వామివారికి "దవనం" (ఒక రకమైన సుగంధ ద్రవ్యం) సమర్పించడం ఇక్కడ తరతరాలుగా వస్తున్న ఆచారం.

భక్తుల విశ్వాసం: రథం వెళ్తున్న సమయంలో భక్తులు మిరియాలు, దవనం, పండ్లను రథంపైకి విసురుతారు. వీటిని ప్రసాదంగా స్వీకరిస్తే దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

### కుటాగుల, మూర్తిపల్లి, గజ్జల రెడ్డిపల్లి వాస్తవ్యులు

దేశంలోనే అతిపెద్ద రథాల్లో ఒకటి ఈ శ్రీ కదిరి లక్ష్మీనరసింహ స్వామి రథం. ఈ రథోత్సవాన్ని చూడడానికి దేశం నలుమూలల నుంచి అనేక మంది భక్తులు వస్తారు. అయితే ఈ అతి పెద్ద రథం సులభంగా భక్తులు ఇరువైపులా లాగితే వచ్చేస్తుంది అనుకుంటే మనం పొరపాడినట్లే. ఈ రథం సులభంగా, ఏ ఇబ్బందులు పడకుండా, భక్తులు గాయాలపాలు కాకుండా రావడానికి కదిరి ప్రాంతాలు అయినటువంటి కుటాగుల, మూర్తిపల్లి, గజ్జల రెడ్డిపల్లి వాస్తవ్యులు తప్పనిసరిగా ఉండాలి. వీళ్లు చక్రాల వెనుక భాగం నుంచి మోద్దులు వేయడం వల్ల ఈ రథం సులభంగా తిరు వీధులు తిరుగుతూ భక్తులకు దర్శనమిస్తుంది.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నూనెటి క్రిష్ణ

**టీ మీడియా ,జనవరి 28,మంథని:** రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ దుద్దిల్ల శీను బాబు గారి ఆదేశాల మేరకు ముత్తారం మండల కేంద్రానికి చెందిన అర్షనపెల్లి రాజకొమురయ్య గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి దశ దిన కర్మ లో




పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థి గా పోటి చేసిన నూనెటి క్రిష్ణ, అర్షనపెల్లి రాజకొమురయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికీ ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీ దుద్దిల శ్రీధర్ బాబు గారి మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ దుద్దిల్ల శీను బాబు అండ ఉంటుంది అని మృతుని కుటుంబానికి 25ఎస్త్ర ల బియ్యం మరియు వంట సామాగ్రి అందించారు ఈ కార్యక్రమం లో మొగిలి కిరణ్, యూత్ కాంగ్రెస్ కమిటీ నుండి ప్రధాన కార్యదర్శి తంగెళ్ల దేవేందర్ మరియు కార్యదర్శి మేడి శ్రీధర్, కోశాధికారి తమ్మిశెట్టి నవీన్, యాత్ మండల సోషల్ మీడియా అనుము ప్రశాంత్, ప్రచార కమిటీ కన్వినర్ గుడికందుల కుమార్, మంథని సుదాకర్ మడిగ అజయ్ విజయ్, అర్షనపల్లి రాజు కుమార్, మిన్నపురం రమేష్, పరుపాటి దేవేందర్, రాగుల అభిరామ్, ఈర్ల రాజు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు

## జాబ్ కార్డు హోల్డర్స్ తో మహేష్ గౌడ్ సమావేశం

**టీ మీడియా ,జనవరి 28 ,హైదరాబాద్:** మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు హోల్డర్స్ తో టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. కొరివిపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ



సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్, మాజీ పీసీసీ అధ్యక్షులు హనుమంతు రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, టీపీసీసీ కోఆర్డినేటర్లు, పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హార్వర్డ్ ప్రొఫెసర్లను కలిసిన సీఎం రేవంత్

**టీ మీడియా ,జనవరి 28 ,హైదరాబాద్:** హార్వర్డ్ విశ్వవిద్యాలయంలోని కెన్నెడీ స్కూల్?లో తరగతుల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిహార్వర్డ్-ఎక్స్ వైస్-ప్రొవోస్ట్, హెడ్ ప్రొఫెసర్ డస్టిన్ టిన్లీ, హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ డీన్ ప్రొఫెసర్ జెరెమీ వైన్?స్టెయిన్?లను కలిశారు. తెలంగాణరైజింగ్ విజన్?ను వివరించిన తర్వాత, రేవంత్ రెడ్డి కెన్నెడీ స్కూల్?తో సహకారం కోసం కోరారు. దీనికి ఆ ఇద్దరూ సానుకూలంగా



స్పందించారు. సీఎం విద్య వివిధ విధివిధానాలు, పెద్ద ఎత్తున విద్యా నాణ్యతను మెరుగుపరచడానికి అవసరమైన ప్రక్రియలు, ఆధునిక నైపుణ్యాల అభివృద్ధి, మానవ వనరుల అభివృద్ధి ఆర్థిక వృద్ధిపై చూపే ప్రభావం గురించి కూడా చర్చించారు.

## విపత్తు నిర్వహణ సంస్థలపై మంత్రి సమీక్ష

**టి మీడియా,జనవరి 28,హైదరాబాద్:** విపత్తు నిర్వహణ సంస్థలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి( సమీక్ష నిర్వహించారు. ఫైర్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, విపత్తు నిర్వహణ విభాగాలతో మంత్రి పొంగులేటి సమీక్షించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ వ్యవస్థను దేశంలోనే రూల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. విపత్తు నిర్వహణలో అత్యాధునిక సాంకేతిక వ్యవస్థ అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. విపత్తు నిర్వహణ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. మండల స్థాయి వరకు



అత్యాధునిక వాతావరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. భారీ బరువులు ఎత్తే డ్రోన్లు, హైస్పీడ్ బోట్లు కొనుగోలు చేయాలని సూచించారు. హైరైజ్డ్ భవనాల్లో అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేలా పరికాలు కొనాలని మంత్రి పొంగులేటి వెల్లడించారు

# విమాన ప్రమాదం

చేశారు. ఆయితే ఆనందం ఎంతో కాలం నిలవకుండానే అజిత్ పవార్ చనిపోవడంతో పార్టీ వర్గాలను కలిచివేస్తోంది.

### 1982లో రాజకీయ ప్రస్తానం

అజిత్ పవార్ 1959 జులై 22న అహ్మదాబాద్ జిల్లా డియోలాలీ ప్రవరాలో జన్మించారు. ఆయన మాజీ సీఎం శరద్ పవార్ సోదరుడి కుమారుడు. డియోలాలీ ప్రవరాలోనే పాఠశాల విద్యాభ్యాసం జరిగింది. తండ్రి మరణంతో కాలేజీ విద్యను మధ్యలోనే వదిలేశారు. 1982లో అజిత్? పవార్ రాజకీయ ప్రస్థానం మొదలైంది. చక్కెర ఫ్యాక్టరీ సహకార బోర్డు ఎన్నికల్లో తొలిసారి గెలుపొందారు. ఆ తర్వాత పుణె జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్‌గా విజయం సాధించారు. ఆ పదవిలో ఆయన సుదీర్ఘకాలంపాటు కొనసాగారు. మొదటిసారి బారామతి ఎంపీగా గెలుపొందిన అజిత్? పవార్? 1991లో తన చిన్నాన్న శరద్? పవార్? కోసం ఎంపీ పదవికి రాజీనామా చేశారు. అప్పుడు జరిగిన ఉపఎన్నికలో శరద్? పవార్? బారామతి ఎంపీగా గెలుపొంది పీవీ నర్సింహారావు కేబినెట్?లో రక్షణ మంత్రిగా సేవలందించారు. అజిత్? పవార్? బారామతి నుంచి ఒకసారి ఎంపీగా, ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆరుసార్లు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా సేవలందించారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఎక్కువకాలం సేవలందించిన వ్యక్తిగా ఆయన ఘనత సాధించారు. 2022-23 మధ్యకాలంలో మహారాష్ట్ర ప్రతిపక్ష నేతగా అజిత్? పవార్? కొనసాగారు. అజిత్? పవార్? 2019 నవంబర్? 23న తిరుగుబాటు చేశారు. శరద్? పవార్? సారథ్యంలోని నేష్నలిస్ట్? కాంగ్రెస్? పార్టీని చీల్చి కొంతమంది ఎమ్మెల్యేలతో కలిసి బీజేపీ-శివసేన సారథ్యంలోని సంకీర్ణ ప్రభుత్వంలో చేరారు. దేవేంద్ర ఫడణవీస్? ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టారు

# బోధనలో సమాచార భావ ప్రసార సాంకేతికత జోడించ

### డి ఈ ఓ చైతన్యజైని

**టి మీడియా,జనవరి 28,ఖమ్మం:** పీఎం శ్రీ పాఠశాలల్లో పనిచేసే ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు ఐసిటి అంశాల పైన రెండు రోజుల శిక్షణా తరగతులు జిల్లా విద్యా శిక్షణ సంస్థ మరియు సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్గా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని, ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కంటెంట్, పెడగాజి, అసెస్మెంట్ మరియు కమ్యూనికేషన్ అంశాలలో కూడా ఐసిటి వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ తద్వారా మెరుగైన అభ్యసన ఫలితాలను సాధించవచ్చని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ రెండు రోజులలో గూగుల్ అంశాల పైన అనగా గూగుల్ ఫామ్స్, గూగుల్ షీట్లు, గూగుల్ డాక్యుమెంట్లు, గూగుల్ స్లైడ్ లను ఎలా రూపొందించాలి, వాటిని ఎలా వినియోగించుకోవాలి, వాటి అవసరం ఏమిటి, వాటి ద్వారా పిల్లలకు మెరుగైన బోధన అభ్యసన ప్రక్రియలను ఏ విధంగా జరపవచ్చో తదితర అంశాల పైన ఇంటర్ ఆక్టివ్ గా వివరిస్తూ మరియు వచ్చిన ఉపాధ్యాయులతో



అన్ని శిక్షణ అంశాలను సాధన చేయించడం జరుగుతుంది అని ఈ శిక్షణ చాలా ఉపయోగకరం- సరస్వతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూసుమంచి, ఖమ్మం, కరోనా సమయంలో మరియు కరోనా అనంతరం జరిగిన మార్పుల నేపథ్యంలో విద్యాబోధనలో సాంకేతిక వినియోగం చాలా పెరిగింది. నిరంతరం పై అధికారుల నుండి గూగుల్ ఫార్మ్స్ షీట్లు, డాక్యుమెంట్లను పంపిస్తే వాటిని నింపడం వరకే చేస్తున్నాము కానీ వాటిని ఎలా తయారు చేసుకోవాలి? ఎలా వినియోగించుకోవాలి వాటి వలన మా విద్యార్థులకు ఏమి ఉపయోగం జరుగుతుందో ఈ శిక్షణ కార్యక్రమంలో స్పష్టంగా తెలుసుకున్నాం దీనివల్ల మా విద్యార్థులకు మేలు జరుగుతుంది. మొత్తం ఖమ్మం జిల్లాలోని 28 పీఎంశ్రీ పాఠశాలల్లోని 508 ఉపాధ్యాయులకు రెండు విడుతలగా సాంకేతిక వినియోగము, ఐసిటి అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. పీఎం శ్రీ పాఠశాలలుగా ఎంపికైన ఉన్నత పాఠశాలలో సాంకేతిక వినియోగం విస్తృతంగా పెరిగింది .దీని నేపథ్యంలో ప్రతి పాఠశాలకు ఒక లాప్టాప్ ను మరియు ఉపాధ్యాయులకు ట్యాబ్ లను అందజేశారు. ఈ ట్యాబ్లను ఉపయోగిస్తూ, సాంకేతిక అంశాల పైన విద్యార్థులకు నాణ్యమైన బోధన ఏ విధంగా అందించవచ్చు అనేది ఈ శిక్షణలో తెలియ జేయడం జరుగుతుందని కోర్సు కోఆర్డినేటర్ గా ఉన్న జిల్లా పెసర ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం భూక్య బద్దు నాయక్

**టి మీడియా,జనవరి 28,మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

గూడూరు మండలం బుధవారం తేజావత్ రామ్ సింగ్ తండ గ్రామంలో ఇటీవల భూక్య విజయ భాస్కర్ కుమారుడు మృతి అదే గ్రామానికి చెందిన భూక్య బద్దు నాయక్ అండగా నిలిచారు తేజావత్ రామ్ సింగ్ తండ గ్రామానికి చెందిన యువ నాయకుడు భూక్య బద్దు నాయక్ 6వ వార్డు సభ్యురాలు భుక్య వినోద, బిక్షపతి నాయక్ పరామర్శించి వారి ఆధ్వర్యంలో రూ 10.000 లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా బద్దు నాయక్ మాట్లాడుతూ తన గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ముందువరుసలో ఉంటానని పేదలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ



సర్పంచ్ భుక్య జ్యోతి, రవి నాయక్ 6వ వార్డు సభ్యురాలు భుక్య వినోద బిక్షపతి ఉప సర్పంచ్ వీరన్న నాయక్ మాజీ సర్పంచ్ బోడ మంగిలాల్ నాయక్ మాజీ సర్పంచ్ మద్య నాయక్ మాజీ ఉప సర్పంచ్ భుక్య భాస్కర్ నాయక్ బోడ బాలు నాయక్? తో పాటు గ్రామ పెద్దలు భుక్య కొమ్మలు, భుక్య వినోద్ కుమార్, భుక్య శ్రీనివాస్, భుక్య పంతు, బోడ మోహన్, బాలు వెంకన్న, బోడ రవి, లవుడ్య ఈర్య తదితరులు పాల్గొన్నారు.

### కార్పెంటర్లలో వృత్తి నైపుణ్యతను పెంచడమే

# యాక్షన్ టెస్సా లక్ష్యం




- 500 ల మంది కార్పెంటర్లకు సన్మానం
- యాక్షన్ టెస్సా డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వై.జనార్ధన్ రెడ్డి

**టి మీడియా,జనవరి 28,ఖమ్మం:**

ఎన్నో ఏళ్ల నుంచి కార్పెంటర్లు తమ వృత్తి పరంగా చేతి వృత్తులపైనే ఆధారపడి జీవనాధారం సాగిస్తున్నారు. అలాంటి కార్పెంటర్లలో అధునాతన పరికరాలు పరిజ్ఞానంతో ముందుకు సాగుతూ వారిలో వృత్తి నైపుణ్యతను పెంచే లక్ష్యంతో యాక్షన్ టెస్సా పని చేస్తోందని యాక్షన్ టెస్సా డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వై.జనార్ధన్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పెంటర్లకు వృత్తి నైపుణ్యత సదస్సుపై అవగాహన కార్యక్రమంను యాక్షన్ టెస్సా సౌజన్యంతో బుధవారం ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంకు కార్పెంటర్లు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ జనరల్




మేనేజర్ డాక్టర్ వై.జనార్ధన్ రెడ్డి, టెస్సా మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ అగర్వాల్, యాక్షన్ టెస్సా ఉత్పత్తుల అథొరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్, శ్రీ శ్రీనివాస ప్లైవుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తల్లపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వచ్చారు. సదస్సును ఉద్దేశించి ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంజనీరింగ్ చెక్క పరిశ్రమకు వడ్రంగులు వెన్నెముక లాంటివారని అన్నారు. కార్పెంటర్లలో ఉన్న నైపుణ్యాన్ని, సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచన చేశారు. సదస్సు అనంతరం టెస్సా యాక్షన్ ఆధ్వర్యంలో 500 లమంది కార్పెంటర్లను శాలువతో సత్కరించి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడారం వెళ్లే బస్సులను అందుబాటులో

## మంత్రి శ్రీదర్ బాబు

**టి మీడియా,జనవరి 28,మంథని:** నుండి మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా బస్సులను అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని డిపో మేనేజర్ ను ఆదేశించారు. బుధవారం మంథని బస్టాండ్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు గురించి తెలుసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అదేవిధంగా మేడారం జాతరకు వెళ్లే భక్తులకు బస్ స్టేషన్ ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన శిబిరాన్ని



ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని ఆర్యవైశ్య సంఘ సోదరులు ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లమాసు ప్రభాకర్, ఆర్యవైశ్య సంఘం మంథని అధ్యక్షులు ఎల్లంకి వంశీ, ఆర్య వైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి విజయ్ కుమార్, రావికంటి సతీష్, ఓల్లల నాగరాజు, రేపాల రమేష్, కొమురవెల్లి భాస్కర్, మహారాజ శ్రీనివాస్, రాచర్ల నాగరాజు, రావి కంటి మనోహర్, ఎల్లంకి రాధిక, రేపాల ఉమాదేవి, రాచర్ల తిరుమల లతో పాటు ఆర్యవైశ్య సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అజిత్ పవార్ మృతి పట్ల సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

**టి మీడియా,జనవరి 28,హైదరాబాద్:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో దుర్మరణం చెందడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అజిత్ పవార్ ఆకస్మిక మరణం ప్రజా జీవితానికి తీరని లోటని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, మహారాష్ట్ర ప్రభుత్వానికి, ఆ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ తీవ్ర దుఃఖ సమయంలో మృతుని కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు.




## నామినేషన్ కేంద్రంను పరిశీలించిన ఆర్డిఓ

**టి మీడియా,జనవరి 28,దేవరకొండ:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా దేవరకొండ మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను, బందోబస్తును దేవరకొండ ఆర్డిఓ రమణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రానికి అభ్యర్థితో పాటు ఒకరు లేదా ఇద్దరు ప్రతిపాదకులు మాత్రమే అనుమతించబడతారని తెలిపారు. అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్?కు అంతరాయం కలగకుండా వాహనాలను దూరంగా పార్క్ చేయాలని, గుంపులుగా రావడం, నినాదాలు చేయడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లలను సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, మెటల్ డిటెక్టర్లు, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పట్టణంలో శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ వెంకట రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ , ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, యం ఆర్ ఓ మధుసూదన్ రెడ్డి పోలీస్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు